అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 9: భారత పూర్వ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలామ్ 93వ జయంతిని పురస్కరించుకుని విద్య, వైద్యం, సంగీతం, నృత్యం, క్రీడలు, సామాజిక సేవ, సాహిత్య కృషి, పారిశ్రామికం, అర్చక, పురోహిత, వాస్తు తదితర రంగాల్లో రాణిస్తున్న వారికి అవార్డులను ప్రదానం చేయనున్నట్లు శిఖరం ఆర్ట్ థియేటర్స్ వ్యవస్థాపక కార్యదర్శి జి. కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 22న న్యూఢిల్లీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలామ్ నేషనల్ ఎక్సలెన్సీ అవార్డులను ప్రదానం చేస్తామని, అర్హులైన వారు ఈనెల 25లోపు 9494523562నెంబర్‌లో సంప్రదించి వివరాలను పంపించాలని సూచించారు.

బడీమసీద్ అభివృద్ధికి కృషి

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లో ఉన్న మల్లేపల్లి బడీమసీద్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. సోమవారం బడీమసీద్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్‌లు సమావేశం నిర్వహించి మసీద్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ సమావేశంలో మఫహర్ షాహిద్ తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం

టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గన్‌ఫౌండ్రి డివిజన్ మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా దంపతులు మహేష్‌కుమార్ గౌడ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. (అబిడ్స్, సెప్టెంబర్ 9)

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

చిక్కడపల్లి,సెప్టెంబర్ 9 : అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అధికారులను ఆదేశించారు.సోమవారం గాంధీనగర్ డివిజన్‌లో గౌతమి స్కూల్ వద్ద సుమారు రూ. 21 లక్షల వ్యయంతో సీవరేజ్ నూతన పైప్‌లైన్ పనులు ఎమ్మెల్యే ముఠాగోపాల్, స్థానిక కార్పొరేటర్ పావనితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో డ్రైనేజీ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్,వాటర్ వర్క్స్ డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్లు శ్రీధర్, కృష్ణమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, పార్టీ సీనియర్‌నాయకుడు ముఠా నరేశ్, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్,ఎర్రం శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్,కార్పొరేటర్ పావని

టోలిచౌకిలో డ్రైనేజీ పనులు పరిశీలన

టోలిచౌకి చౌరస్తాలో డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్

మెహిదీపట్నం సెప్టెంబర్ 9: ప్రజలకు డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా జీహెచ్ ఎంసీ అధికారులు పనులు వేగంగా పూర్తి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ సర్కిల్ –13 ఈఈ వెంకట శేషయ్య ,ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ టోలిచౌకి చౌరస్తాలో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.



సత్యార్థ రామాయణము పుస్తకావిష్కరణ

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో బాపురమణ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో సంత్ దత్తపాదానంద స్వామి రచించిన సత్యార్థ రామాయణము పుస్తకావిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, సాహితీవేత్త డా.ఓలేటి పార్వతీశం విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి 'సత్యార్థ రామాయణము' పుస్తకాన్ని ఆవిష్కరించారు.శ్రీనివాస్‌గురూజీ, వేణుగోపాలాచార్యులు,ముళ్లపూడి శ్రీదేవి,ఆంజనేయులు రాజు పాల్గొన్నారు. – రవీంద్రభారతి

దేశాభ్యున్నతికి మోదీ ప్రభుత్వం కృషి

అబిడ్స్, సెప్టెంబర్ 9: కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశాభ్యున్నతికి ఎంతో పాటు పడుతోందని గోషామహల్ ఎమ్మెల్యే టి రాజాసింగ్ పేర్కొన్నారు. కోఠి ఆంధ్రా బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన బీజేపీ గోల్కొండ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి భారతదేశ ఖ్యాతిని ప్రపంచంలో మరింత పెంపొందించిందన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి గీతా మూర్తి, పార్లమెంట్ ఇన్‌చార్జి ఇంద్రసేనా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, కార్పొరేటర్లు జి శంకర్ యాదవ్, శశికళ కృష్ణ, డాక్టర్ సురేఖ ఓం ప్రకాశ్ భీష్వ, లాల్‌సింగ్, రాకేష్ జైస్వాల్, నాయకులు ఎం కృష్ణ, గోవిందర్‌రాథి, రఘు నందన్ యాదవ్, ఉమా మహేందర్, నరహరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తున్న గోషామహల్ ఎమ్మెల్యే టి రాజాసింగ్

గిరిజనుల హామీలు నెరవేర్చాలి

చిక్కడపల్లి: కాంగ్రెస్ ప్రభు త్వం గిరిజనులకు ఇచ్చిన హామీ మేరకు గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని సేవాలాల్ సేన తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లి లోని సేవాలాల్ సేన రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో సేవాలాల్ సేన 10 ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. సంజీవ్ నాయక్ సేవాలాల్ సేన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సేవాలాల్ సేన గత 10 ఏండ్లుగా లంబాడి సంక్షేమ లక్ష్యంగా ముందుకుసాగుతుందన్నారు. ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాట చేయాలని, గిరిజన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదలచేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బానోత్ హుస్సేన్ నాయక్, రాజేశ్ నాయ క్, కొర్ర శ్రీను నాయక్, భాస్కర్ నాయక్, గ్రేటర్ అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరణ ట్రాలీలను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, సెప్టెంబర్ 9: ప్రతి రోజూ చెత్తను తరలించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పారిశుద్ధ్య కార్మికులు సూచించారు. సోమవారం అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎంసీ మారుతీ దివాకర్, ఏఎంహెచ్‌వో హేమలత, యూసీడీ అధికారి రజిత తదితరులతో కలిసి ఆయన పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరణ ట్రాలీ లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలన్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 9: ఆధ్యాత్మిక పరిమళాలను సమాజానికి అందించే రచనలు చేసిన రామచంద్ర రావు ధన్యులని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణాచారి ప్రశంసించారు. మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత బండారుపల్లి రామచంద్రారావు రచించిన ఆత్మీయ రూప, ఆనంద ప్రద శ్రీ శ్రీనివాస శరణ మంజరి, ఆప్తరూప, అభయ వరద ఏడుకొండల శ్రీ వేంకటేశ్వర శరణుమంజరి గ్రంథాల ఆవిష్కరణ సభ రెడిహిల్స్‌లోని నఫీజ్‌రెసిడెన్సీలో గల రమణాచారి క్యాంపు కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి రమణాచారి గ్రంథాలను ఆవిష్కరించి రచయిత భక్తితత్వాన్ని ప్రశంసించారు. సాహితీవేత్తలు బైస దేవదాసు, గుదిబండ వెంకటరెడ్డి, మానస ఆర్ట్ థియేటర్ వ్యవస్థాపక కార్యదర్శి రఘుశ్రీ పాల్గొన్నారు.

ప్రముఖ రచయిత బండారుపల్లి రామచంద్రారావు రచించిన గ్రంథాల ఆవిష్కరణలో పాల్గొన్న సాహితీవేత్తలు

వ్యాపారులకు దుకాణాలు కేటాయించండి

అబిడ్స్, సెప్టెంబర్ 9: బేగంబజార్ చేపల మార్కెట్‌ను అధునాతనంగా నిర్మించినా.. నేటికి వ్యాపారులకు షాపులను కేటాయించలేదని, దీంతో వ్యా పారులు రోడ్లపైనే వ్యాపా రం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం ఆనంద్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ఆమ్రపాలిని కలిసి షాపుల కేటాయింపులో అధికారుల నిర్లక్ష్యంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బేగంబజార్ చేపల మార్కెట్‌ను అధునాతన సదుపాయాలతో రూ. 10 కోట్లు వెచ్చించి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. బేగంబజార్ చేపల మార్కెట్‌ను సందర్శించి వ్యాపారులకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అహ్మద్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి వినతిపత్రం అందజేస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం ఆనంద్‌కుమార్ గౌడ్

అవినీతి అధికారులపై కొరడా ఝుళిపించాలి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు

రవీంద్రభారతి,సెప్టెంబర్ 9: రాష్ట్రంలో అవినీతిని నిర్మూలించి ,అవినీతి అధికారులపై ఏసీబీ దాడులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అప్పుడే రాష్ట్రంలో పారదర్శక పాలనను కొనసాగించవచ్చునని ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమచార హక్కు వికాస సమితి 9వ రాష్ట్ర మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ స్థలాను పరిరక్షించాలన్నారు. టీజీపీఎస్సీలో భారీ ప్రక్షాళనం చేసి ఎలాంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాసు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షల విరాళం అందజేత: సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు యెగ్గె మల్లేషం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి కురుమ గొంగడితో సత్కరించారు. ఈ సందర్భంగా యెగ్గె మల్లేషం మాట్లాడుతూ కురుమల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎంను కోరినట్లు తెలిపారు. సీఎం సహాయ నిధికి రాష్ట్ర కురుమ సంఘం తరపున రూ. 10 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, కోశాధికారి కట్ట మల్లేషం, రాష్ట్ర కురుమ విద్యార్థి హాస్టల్ చైర్మన్, కార్యదర్శి కొలుపుల నరసింహ, ప్రధాన కార్యదర్శి చిగుమల్ల రాఘవేందర్, సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు బూరుగడ్డ పుష్ప నాగేష్, ట్రస్ట్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్, సెప్టెంబర్ 9

మధుర ఘంటసాల స్వరామృతధార

దేశ,విదేశాల్లో ఎక్కడ స్థిరపడ్డా.. ఎన్ని సంఘాలుగా ఏర్పడినా తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సినీ హీరో సుమన్ అన్నారు. రవీంద్రభారతిలో ఘంటసాల ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో స్వర సామ్రాట్ డా.టి.శరత్‌చంద్ర స్వర సారథ్యంలో సమర్పించిన ఘంటసాల స్వరామృత ధార ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏపీ అమెరికన్ అసోసియేషన్ (ఏఏఏ) నూతన అధ్యక్షుడి గా ఎన్నికైన గిరిష్ ఇయ్యపు దంపతులకు ఆత్మీయ అభినందన సత్కార సభను నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు పి. నాగేశ్వరరావు, వంశీరామరాజు,గాయకుడు శరత్‌చంద్ర, ఘంటసాల గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్ సీఈఓ శివయ్య ధరణి ప్రగడ, శ్రీరామ్ పాల్గొన్నారు. –రవీంద్రభారతి

బీసీ కమిషన్ చైర్మన్, కార్యవర్గానికి అభినందనలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా బీసీ కమిషన్ చైర్మన్‌గా నిరంజన్, సభ్యులుగా బాల లక్ష్మి గౌడ్, రాయపోలు జయప్రకాశ్, సురేందర్‌లు ఇటీవల నియమితులయ్యారు. సోమవారం వారు బీసీ కమిషన్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాల్‌రాజ్ గౌడ్,కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్ గౌడ్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.– చిక్కడపల్లి

వినాయక ప్రతిమకు పూజలు

హష్మత్‌గంజ్‌లో మార్వాడి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి, బీజేపీ నాయకులు గోవిందర్‌రాథి, శ్రీనివాస్ లోయ, సుమిత్ రాథి, ఘన్‌శ్యాం తోష్నివాల్, నావల్ తదితరులు. – అబిడ్స్, సెప్టెంబర్ 9

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని భాషాభివృద్ధి పీఠం ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కాళోజీ చిత్రపటానికి రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. – తెలుగు యూనివర్సిటీ

నైపుణ్యతతోనే దేశ ప్రగతి సాధ్యం

కాచిగూడ,సెప్టెంబర్ 9: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించేందుకు విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకోవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.బర్కత్‌పురలోని తెలంగాణ యువతి మండలి, శ్యామలాదేవి డిగ్రీ మహిళా కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరై కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల సావినర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బాలికల అభివృద్ధికి తెలంగాణ యువతి మండలి చేస్తున్న కృషిని అభినందించారు.విద్యతో పాటు నైపుణ్యత కలిగితేనే దేశ ప్రగతి సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అడిషినల్ సోలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా బి.నరసింహశర్మ,రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, దిలీప్,తెలంగాణ యువతి మండలి సభ్యులు పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ సావినర్‌ను ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ప్రజా కవి కాళోజిని ఆదర్శంగా తీసుకోవాలి

అబిడ్స్, సెప్టెంబర్ 9 : తెలంగాణలో భాషా సాహిత్య రంగంలో ఎనలేని కృషి చేసిన ప్రముఖ ప్రజాకవి తెలుగు రచయిత, పద్మ విభూషణ్ డాక్టర్ కాళోజి నారాయణరావును నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని తెలుగు భాషాభివృద్ధికి పాటు పడాలని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ పేర్కొన్నారు. జియాగూడలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాష సీనియర్ ఉపాధ్యాయురాలు ఠాకూర్ అనితా దేవికి తెలుగు భాషా శిరోమణి అవార్డును డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ ముజీముద్దీన్, సంఘ సేవకులు డాక్టర్ గణేష్‌సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు సాహేరా, అంజుమ్, షమీం సుల్తానా, ఎం అమీనా, సయ్యదా అస్రా తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాష సీనియర్ ఉపాధ్యాయురాలు ఠాకూర్ అనితా దేవికి తెలుగు భాషా శిరోమణి అవార్డును అందజేసి సన్మానిస్తున్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ తదితరులు

సమాజానికి మార్గదర్శకులు 'ఉపాధ్యాయులు'

ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం చేస్తున్న మనం ఫౌండేషన్ ప్రతినిధులు

తెలుగు యూనివర్సిటీ: మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అబిడ్స్ తిలక్‌రోడ్డులో గల తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను పురస్కారాలతో సత్కరించారు. మనం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. భవాని శంకర్, కథానాయకుడు డాక్టర్ ఏ.కిరణ్‌కుమార్ పాల్గొని ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యతను తమ ప్రసంగంలో వివరించి పురస్కారాలు పొందిన ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు.

సమృద్ధి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ 8వ వార్షికోత్సవం సందర్భంగా కింగ్‌కోఠిలో గల భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో నృత్య సంధ్య శీర్షికన నిర్వహించిన కార్యక్రమం కూచిపూడి నృత్య విశిష్టతను ప్రపంచానికి చాటింది. – తెలుగు యూనివర్సిటీ

అన్నదానం: గోల్నాక డివిజన్ గోవింద్ నగర్‌లో వినాయక మండపంలో సోమవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. –గోల్నాక

గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లో ..

లంగర్‌హౌస్ హరిదాస్ పురాలో ..బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహేష్

పసుపు ముసుగులో గంజాయి విక్రయాలు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 9 (నమస్తే తెలంగాణ): ధూల్‌పేటకు చెందిన నేహాబాయ్ నేరుగా గంజాయి విక్రయిస్తే అధికారులు పట్టుకుంటున్నారని, ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు పసుపు ప్యాకెట్లలో గంజాయిని ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం నిందితురాలిని అరెస్టు చేసి, ఆమె వద్ద నుంచి గంజాయితో ప్యాక్ చేసిన 10 పసుపు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ,సెప్టెంబర్ 9: గూడ్స్‌రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి(50)ఫలక్‌నామ–బుద్వేల్ రైల్వేస్టేషన్ల మధ్య గూడ్స్‌రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న కాచిగూడ రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతి చెందిన వ్యక్తి వివరాల కోసం 9948695948లో సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమ్మయ్య తెలిపారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కాచిగూడ,సెప్టెంబర్ 9: వ్యాధులు సోకకుండా ప్రతి వీధి, బస్తీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు.పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు చెత్త సేకరించడానికి నింబోలిఅడ్డా కార్యాలయంలో సోమవారం వారికి ఫుల్‌కార్ట్ లిఫ్టింగ్ వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికులు చెత్తను లిఫ్టింగ్ వాహనాల్లో వేసి శుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రమేశ్ యాదవ్,విష్ణు, రామారావు, దేవ, ఓంప్రకాశ్,భీంరాజ్, సంతోశ్, రవియాదవ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that my client is intending to enter a purchase deal with **1) Smt. Kedarasetty Varalaxmi, W/o. Late K.S. Murthy, 2) Smt. Chalamcharla Srilalitha, D/o. Late K.S. Murthy, 3) Narkedamilli Sekhar, H/o. Late Smt. Narkedamilli Sathya Prabhavathi, D/o. Late K.S. Murty, 4) Narkedamilli Yashaswi, S/o. Narkedamilli Sekhar & 5) Smt. Narkedamilli Saranhya, D/o. Narkedamilli Sekhar,** the present absolute joint owners & for purchase of the independent house No. 12-2-828/30, constructed on Plot No. 30 in Sy.Nos. 10, 11 & 12 with land Admeasuring 228 Sq.yds., situated at Fourth Venture of Vivekananda Co-Operative House Building Society Ltd., Amba Gardens, Mehdipatnarn, Hyderabad, Telangana State. Which they have inherited/acquired the joint absolute ownership & alienation rights jointly being **the Legal heirs of Late K.Satyanarayana Murthy, S/o. Late K.Suryanarayana Murthy,** who in turn acquired absolute ownership over the House as above through a Regd. Sale Deed Doc.No. 1828/1979, Dated 11-06-1979 & If anybody has got any claim or right whatsoever over the title in respect of the above said House property, please contact the undersigned in writing within 7 days from the date of publication of this public notice failing which my client will proceed with the said Purchase Transaction as above and any claim made there after however shall not be entertained and it will be presumed that no other person(s) has/have got any claim whatsoever over the above said immovable property (House).

S.M. HUSSAIN, Advocate
Flat No. E2, Second Floor, Santokh Towers, H.No. 5-9-258 & 259, King Koti Road, Adj. to Agarwal Chambers, Hyderabad-500 001.